# వరంగల్ వాయిస్

Evening Daily

www.warangalvoice.net

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 126 మంగళవారం | 14 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5




## ఇందిరమ్మ రాజ్యం తెద్దాం..

- కేసీఆర్ ఉన్నంత వరకు ఉద్యోగాలు రావు
- తాగుబోతుల రాష్ట్రంగా మార్చిన మహానేత
- టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

8లో







- పార్టీ ఫండ్ రూ.30 కోట్లు ఏమాయె..?
- బీఆర్ఎస్ కార్యకర్తల చేతి ఖర్చుకూ పైసా ఇవ్వని వైనం
- ఇలా అయితే గెలుపు కష్టమే అంటున్న పార్టీ శ్రేణులు
- ఆచితూచి వ్యవహరించడంపై మండిపాటు
- ప్రచారానికి దూరమవుతున్న నేతలు

# తీసుకున్నారు.. దాచుకున్నారు

రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం వేడెక్కింది. పరస్పర విమర్శలతో ప్రచారం జోరందుకుంది. తెలంగాణలో మరోమారు అధికారంలోకి రావడానికి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ బృందం పక్కా ప్లాన్ తో ముందుకు సాగుతున్నారు. బరిలో నిలిచే అభ్యర్థులను అందరికంటే ముందుగానే ప్రకటించిన కేసీఆర్ ప్రచారంలోకూడా అదే దూకుడు ప్రదర్శించాలంటూ దిశా నిర్దేశం చేశారు. అందులో భాగంగానే రెండు విడతల్లో ఒక్కో అభ్యర్థికి రూ.30కోట్ల పార్టీ ఫండ్‌ను కూడా రిలీజ్ చేసినట్లు ప్రచారం సాగుతోంది. అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు మాత్రం కాంగ్రెస్ భయం పట్టుకున్నట్లు తెలుస్తోంది. అందుకే ఖర్చుల విషయంలో ఆచి తూచి వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ప్రచారంలో చురుకుగా పాల్గొంటున్న కార్యకర్తలను సైతం నేతలు పట్టించుకోకపోవడంతో వారు మనస్తాపానికి గురవుతున్నారు. ఇలా అయితే గెలుపు కష్టమే అంటూ గుసగుసలాడుతున్నారు. అయితే దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్నట్లుగా పార్టీ ఫండ్ నుంచే ఎంతో కొంత వెనకేసుకునే ఆలోచనలో ఎమ్మెల్యే అభ్యర్థులు ఉన్నట్లు సమాచారం. - వరంగల్ వాయిస్ ప్రతినిధి



8లో..

# కాంగ్రెస్ వస్తే రైతు'బంద్'

- మేమొస్తే మార్చి నుంచి రూ.16 వేలు
- త్వరలో గిరిజన బంధు
- ఈ విషయంలో ఓటర్లు ఆలోచించాలి
- గ్రామాల్లో దీనిపై చర్చించాలి
- తొర్రూరు ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



2లో

## సమస్యాత్మక గ్రామాల్లో సీపీ పర్యటన

కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలంటూ సూచన

# తీసుకున్నారు.. దాచుకున్నారు

- పార్టీ ఫండ్ రూ.30కోట్లు ఏమాయే..?
- బీఆర్ ఎస్ కార్యకర్తల చేతి ఖర్చుకూ పైసా ఇవ్వని వైనం
- ఇలా అయితే గెలుపు కష్టమే అంటున్న పార్టీ శ్రేణులు
- ఆచితూచి వ్యవహరించడంపై మండిపాటు
- ప్రచారానికి దూరమవుతున్న నేతలు





**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** రాష్ట్రంలో బీఆర్ ఎస్ హ్యాట్రిక్ సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఎంత ఖర్చు అయినా వెనకడుగు వేయకూడదంటూ పార్టీ నేతలకు కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. అందులో భాగంగానే ఒక్కో ఎమ్మెల్యే అభ్యర్థికి మొదటి విడతగా రూ.10 కోట్లు, రెండో విడతగా మరో రూ.20 కోట్లు మొత్తం రూ.30 కోట్లను ముట్టజెప్పినట్లు ప్రచారం సాగుతోంది. త్వరలో మరో రూ.20 కోట్లు ఇచ్చేందుకు పార్టీ అధిష్టానం సిద్దపడుతుండగా అభ్యర్థులు మాత్రం ఖర్చుల విషయంలో ఆచితూచి వ్యవహరించడంపై కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు మండిపడుతున్నారు. పార్టీ ఫండ్ ను తీసుకున్న నేతలు దానిని దాచుకున్నారంటూ ఆరోపిస్తున్నారు. కనీసం కార్యకర్తల చేతి ఖర్చులకు కూడా పైసా ఇవ్వని వైనం నెలకొందంటున్నారు. గత వారం పది రోజులుగా పార్టీ మీది అభిమానంతో సొంతంగానే ఖర్చులు భరిస్తున్నట్లు చెప్పుకొస్తున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్నా ఎమ్మెల్యే అభ్యర్థులు ఖర్చుకు వెనుకాడడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా అయితే గెలుపు కష్టమే అంటూ వాపోతున్నారు.

### ప్రచారానికి దూరమవుతున్న నేతలు..

అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల నిర్లక్ష్యంతో పార్టీ క్యాడర్ ఒక్కొక్కరుగా ప్రచారానికి దూరమవుతున్నారు. పనులు వదులుకొని ప్రచారంలో పాల్గొంటే కనీసం ఖర్చులకు కూడా డబ్బులు ఇవ్వకపోవడంపై నిరసన వ్యక్తమవుతోంది. పార్టీ మీది అభిమానంతో ప్రచారానికి పోతే జేబులు చిల్లి పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పార్టీ ఫండ్ రూ.30 కోట్లు విడుదల చేసినా ఆచితూచి వ్యవహరించడంపై మండిపడుతున్నారు. మరో 15 రోజుల్లో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు స్థబ్ధుగా వ్యవహరించడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోవాల్సిన పార్టీ అభ్యర్థులు కావాలనే వెనుకడుగు వేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఆచితూచి వ్యవహరించడంపై మండిపడుతున్నారు. పార్టీ కార్యకర్తలకు కూడా పైసా చెల్లించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఒక్కో నాయకుడికి లక్షల్లో ఖర్చు..

అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం కోసం వచ్చే ఒక్కో నాయకుడికి రోజుకు రూ.4 వేల నుంచి రూ.5వేల వరకు ఖర్చు వస్తున్నట్లు చెప్పుకొస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి పొద్దు పోయే వరకు ప్రచారంలో పాల్గొన్న వారికి మధ్యాహ్నం, రాత్రి భోజనాలతోపాటు తాగేందుకు మందు పోయించడం ద్వారా నాయకులకు పెద్ద మొత్తంలో ఖర్చు వస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా రోజువారి ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయంటున్నారు. పార్టీ పెద్ద మొత్తంలో ఫండ్ ఇచ్చినప్పటికీ నేతలు ఖర్చులకు వెనుకాడడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### కాంగ్రెస్ భయం పట్టుకుందా..?

అయితే బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు కాంగ్రెస్ భయం పట్టుకుందా అన్న అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. అందుకే పార్టీ అధిష్టానం ఒక్కో అభ్యర్థికి రూ.30కోట్లను విడుదల చేసినా వారు ఖర్చు చేసేందుకు వెనుకాడుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ప్రత్యర్థి బలాబలాలను అంచనా వేసిన తర్వాతే ఖర్చు విషయంలో ఒక నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. ప్రత్యర్థి బలంగా ఉంటే పార్టీ ఫండ్ నుంచే కొంత దాచుకుంటే సరిపోదా అన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ బీఆర్ ఎస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థులు పెద్ద మొత్తంలో పార్టీ ఫండ్ ను కూడబెట్టుకొని ఒక పొజిషన్ లో ఉండగా కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు మాత్రం పైసపైసకూ ఇబ్బందులు పడుతూ పార్టీని నెట్టుకొస్తున్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో సీపీ పర్యటన

### కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలంటూ సూచన



**వరంగల్ వాయిస్, క్రైం :** శాసనసభ ఎన్నికల సమీపిస్తున్న వేళ హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలోని సమస్యాత్మకమైన ఎర్రబెల్లి గ్రామాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన ముచ్చటించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజును వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్థానిక వేలేరు పోలీస్ స్టేషన్ ను సందర్శించి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలు వాటి ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించేందుకు అవసరమైన ప్రశాంత వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, వేలేరు ఎస్సై హరితతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధే నా లక్ష్యం

### తూర్పు బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కుల, మతాలతో రాజకీయం చేయడం కాదు మన ప్రాంతం అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని తూర్పు బీఆర్ ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. ఎమ్మెల్యే నరేందర్ కు మద్దతుగా ఖిలా వరంగల్ హనుమాన్ కాలనీ ప్రజలు మంగళవారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం నరేందర్ మాట్లాడారు. ఖిలా వరంగల్ పడమరకోట హనుమాన్ వీధిలో కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ అధ్యక్షతన హనుమాన్ వీధి మహిళామణులు భారతపు రమ, రాజా, భవాని, అనిత, జారతి పద్మ, దేవి, మిట్టపల్లి లక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలంతా ఏకగ్రీవంగా ఎమ్మెల్యే నరేందర్ కు మద్దతు ప్రకటించి ముక్తకంఠంతో కారు గుర్తుకు ఓటేస్తామని తెలిపారు.

## బీజేపీతోనే యువతకు చేయూత

### తూర్పు అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు , పార్టీలో భారీగా చేరికలు





**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తేనే యువతకు చేయూత లభిస్తుందని వరంగల్ తూర్పు బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. వరంగల్ 12వ డివిజన్ దేశాయ్ పేట్ లో మంగళవారం ఆయన ఇంటిటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ ఏ గడపకు వెళ్లినా ప్రజల నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోందని తెలిపారు. ఎంత మంది ఎమ్మెల్యేలు మారినా మా జీవితాల్లో మాత్రం ఎటువంటి మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారన్నారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిందేమి లేదని విమర్శించారు. ఎంత సేపు అధికారం కోసం, అధికారంలోకి వచ్చాక ఆధిపత్యం, పెత్తనం కోసం సొట్లాడుకున్నారే తప్ప అభివృద్ధిపై ఎంతమాత్రం దృష్టి పెట్టలేదన్నారు. ఎమ్మెల్యే అంటె రాజులా ప్రవర్తించారే తప్ప ఒక సేవకుడిగా ఎన్నడూ ప్రవర్తించలేదన్నారు. గత పాలకులు ఏ సమస్యకూ పరిష్కారం చూపలేదన్నారు. కేంద్రంలో మరో సారి బిజెపి ప్రభుత్వం వస్తుందని, అదే విధంగా రాష్ట్రంలో కూడా వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### 18వ డివిజన్‌లో..

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 18 వ డివిజన్ లేబర్ కాలనీ ప్రాంతానికి చెందిన యువకులు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. వారికి ఎర్రబెల్లి ప్రదీప్ రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అశోక్, కుమార్, కృష్ణ, అక్షయ్, భాస్కర్, సాగర్, భిక్షపతి, చిరు, చందు, గణేష్, చక్రి, రాజేశ్వర్, తాజ్, చరణ్, శ్రీనివాస్, కిషోర్, శ్రీధర్, విశాల్ పాల్గొన్నారు.

### 37వ డివిజన్‌లో..

డివిజన్ 37 కి చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ యువ నాయకులు వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల కిరణ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్ గార్ల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి వరంగల్ తూర్పు నియోజకవర్గం అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చిర్ర శ్రీకాంత్, జట్టబోయిన కుమార్, అనుకూరి నాగరాజు, శిరబోయిన గణేష్, దేవర ప్రదీప్, కనుకుంట్ల తిలక్ తేజ్, శిర బోయిన భరత్, జట్టబోయిన శ్రావణ్, తిరుపతి, బోస్,మహేష్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి

### పాలకుర్తి అభ్యర్థి ఝాన్సీ యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర మండలం పోచంపల్లి, రాజమాన్ సింగ్ తండా గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ -పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఝాన్సీ యశస్విని రెడ్డికి బతుకమ్మలతో, బోనాలతో గ్రామ మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సభలో యశస్విని మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం, కేవలం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మారుస్తానని చెప్పి, అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్ దని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అర్హులందరికీ ఆరు గ్యారెంటీ కార్డులు అమలుచేసి మాట నిలబెట్టుకుంటామన్నారు. 9 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండని కోరారు. రాబోయే 15 రోజులు నాకోసం కష్టపడండి, వచ్చే ఐదు సంవత్సరాలు మీకోసం కష్టపడతామన్నారు. ఎమ్మెల్యేగా నేను గెలిచిన తర్వాత నాకు వచ్చే జీతం కూడా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికుడి లాగా పని చేయాలన్నారు.

## బీజేపీ ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 19వ డివిజన్ వివేకానంద కాలనీలో బీజేపీ వరంగల్ నియోజకవర్గం అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎరుకల రఘునాథ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పులిచెరు ఉపేందర్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు సొల్లేటి రాఘవచారి, గూడూరు కృష్ణ, 75,76వ బూత్ ఇంచార్జి అల్లి అజయ్, ఆడిచర్ల దామోదర్, గడ్డం భాస్కర్, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని నవోదయ స్కూల్ లో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మామిడి పృథ్వీ మాట్లాడుతూ పిల్లలు ఉద్యానవనంలో మొగ్గల్లాంటి వారని, వారు జాతి భవిష్యత్తు, రేపటి పౌరులు కాబట్టి ప్రేమానురాగాలతో పెంచాలన్నారు. నేటి పిల్లలు ఆచరణాత్మకంగా నేర్చుకునే విధానాన్ని అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఫ్యాన్సీ డ్రెస్సులు, పాటలు, నృత్యాలు, నాయకుల ప్రసంగాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు డైరెక్టర్ మామిడి అనురాధ, ఉపాధ్యాయులు స్వాతి, ప్రసూన, జయ, మాధవి, సౌమ్య, మౌనిక, ఐశ్వర్య, సుమలత, సంధ్యారాణి, సందీప్, శివ రాజేందర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ది రైతు బంధు పాలన

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గంలోని దామెర మండలం దుర్గంపేట గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు అండగా ఉన్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన రైతు బంధు పాలనని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి అడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలు ఇస్తున్న ఘనత కేసీఆర్ దన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ రాష్ట్రంగా ఉందని, ఆర్థికంగా తెలంగాణ ఎదుగుతుందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నేతల మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, ఆగం కావద్దని కోరారు. అనంతరం దామెర మండలం సీతారాంపురం, తక్కళ్లపాడ్ గ్రామాల్లో ప్రచారం కొనసాగింది. మరోసారి ఆశీర్వదించండని మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని చల్లా ధర్మారెడ్డి అన్నారు.

### బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం తథ్యం..

**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాలలో గులాబీ జెండా ఎగరేసి బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం తథ్యమని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల టౌన్ 3వ వార్డుకు చెందిన ఇతర పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో హనుమకొండలోని వారి నివాసంలో గులాబీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో ఎండీ అఫ్రోజ్, గడ్డం అనిల్, ఓ.అశోక్, ఎస్. అఖిల్, పి.శివకుమార్, ఎండీ ఉమర్ పాషా, టి.దేవేందర్, గడ్డం విష్ణులతో పాటు పలువురు చేరారు. దామెర మండలం ఓగ్లాపూర్ గ్రామానికి చెందిన యువత పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారిలో దామెర నరేష్ (కాంగ్రెస్ పార్టీ నాయకులు), రాం చరణ్, మనోజ్, సాయి తేజ, ధనుష్, శాఖేల్ పాషా, ఫజల్ పాషా, రణధీర్, ఫరూక్ పాషా, అరవింద్, రాజేష్ ఉన్నారు. సంగెం మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ , బీజేపీ పార్టీ కి చెందిన పలువురు నాయకులు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారు కాంగ్రెస్ పార్టీ మాజీ సొసైటీ డైరెక్టర్ గాదె రాజిరెడ్డి, కూస రాజలింగం, మేరు రాజు, కాగితాల నర్సింహాచారి (మాజీ వార్డు మెంబర్ ), కాగితాల సాయి కుమార్ (బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ ), బైరి శ్రీనివాస్ ఉన్నారు. దామర మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ పెండ్లి కొమురెల్లి, నాయకులు మైల వేణు, జంగిలి లోకేష్, కావటి రాజు, పిండి సాంబరాజు, మైల విష్ణు, మైల లక్ష్మయ్య, ముస్కుల సుధాకర్ తదతరులు చేరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కు ఓటు వేస్తే కష్టాలు తప్పవు



**వరంగల్ వాయిస్, రేగొండ :** కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అంధకారమే అని అభివృద్ధికి ఓటు వేయ్యాలని, అభివృద్ధికి మరోమారు పట్టంకట్టాలని, భూపాలపల్లి జిల్లా వ్యవసాయ కమిటీ డైరెక్టర్ కానుగాంటి శ్రీనివాస్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన కొత్తపల్లి గోరి మండల కేంద్రంలోని నిజాంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కానుగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటర్లను నేరుగా కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాల గురించి ఓటర్లకు వివరించారు. వ్యవసాయ రంగానికి ఉచిత 24గంటల విద్యుత్తు, రైతు బీమా, రైతు బంధు, ఆసరా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ భగీరథ లాంటి ఎన్నో పథకాలు నిరుపేదలకు ఆర్థికంగా భరోసా ఇచ్చాయని ప్రజలకు వివరించారు. అభివృద్ధికి పట్టం కట్టడానికి భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు ఆసక్తి చూపుతున్నారని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయం అయిందన్నారు. ఈ సందర్భంగా మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ విజయానికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు చింతం కిరణ్, ఉపాధ్యక్షుడు ఎల్లాస్వామి, ఎంపీటీసీ సందుల స్వప్న రాంబాబు, మాజీ సర్పంచ్ ధనుంజయ, సోషల్ మీడియా ఇంచార్జి కాడేపాక రమేష్, ఇర్ల రాజు, బాబు, వార్డుసభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మరోసారి ఆశీర్వదించండి

### జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని, ప్రజలు మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని అత్యధిక మెజార్టీ అందించాలని వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ మంగళవారం మండలంలోని నర్సింహులపల్లి, సూరంపేట, గట్ల కానిపర్తి, తహరాపూర్, కొత్తగట్టు సింగారం, జోగంపల్లి గ్రామాలలో గండ్ర జ్యోతి మండల పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, మాజీ వైస్ ఎంపీపీ వంగల నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ సుమన్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# అండగా ఉంటాను ఆశీర్వదించండి

### కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** సంగెం మండలంలోని మొండ్రాయి (గొల్లపల్లె) గ్రామ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నాకు మద్దతుగా నిలుస్తూ వస్తున్న ప్రతి కుటుంబాలకు రుణపడి ఉంటానని, మీ ఆశీర్వాదంతో బ్రహ్మాండమైన మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలవబోతున్నామని, కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో ఉన్న దుర్మార్గమైన పాలనను అంతమొందించడానికి ఈ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారు కాసాని చేరాలు, 6వ వార్డు మెంబర్, గ్రామ యూత్ అధ్యక్షుడు కాసాని నరేష్ తో పాటు 25మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పు అందించాలి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పు అందేలా కట్టుదిట్టమైన కార్యాచరణను జిల్లాలో అమలు చేయాలని రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ, ఓటరు స్లిప్పుల పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని, దీనికి అవసరమైన మేర యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని, స్థానికంగా అందుబాటులో ఉండే కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతను వెబ్ క్యాస్టింగ్ కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఓటరు స్లిప్పులు అందలేదని గతంలో అనేక ఫిర్యాదులు ఉన్నాయని, వీటి నివారణ కోసం ఎన్నికల కమిషన్ ముందస్తుగా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందని, పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు స్లిప్పుల ముద్రణ చేసి వాటి పంపిణీ పకడ్బందిగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ పర్యవేక్షణ కోసం నోడల్ అధికారిని నియమించాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ అంశంలో ఫిర్యాదులు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ ను రాజకీయ పార్టీలప్రతినిధులకు ముందస్తుగా తెలియజేయాలని,



వివిధ రాజకీయ పార్టీల బీఎల్ఏలను సైతం ఓటరు స్లిప్పుల పంపిణీలో భాగస్వామ్యం చేయాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీపై ప్రతి రోజూ నివేదికలు సమర్పించాలని, ప్రతి ఒక్క ఓటరుకు తప్పనిసరిగా ఓటరు స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితాపై వచ్చిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యల వివరాల రిజిస్టర్ కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థులకు, వారి అనుచరులకు సీ-విజల్ యాప్ పై అవగాహన కల్పించాలని, సీ-విజల్ యాప్ ను విస్తృతంగా వినియోగించడం వల్ల పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అరికట్టేందుకు ఉపయోగపడుతుందన్నారు. జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైని కలెక్టర్ శ్రద్ద శుక్ల, ఎన్నికల సూపర్ డెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో బీఆర్ఎస్ గెలుస్తుందనే మాపై తప్పుడు ఆరోపణలు

### ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తాను కేసీఆర్, కేటీఆర్‌కు బినామీ అని తనపై ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆరోపణలు చేయడం బాధాకరమని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులతో, మాజీ ఎంపీ సీతారాం నాయక్ లతో కలిసి హనుమకొండలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను ఎవరికీ బినామీని కాదని, వందల కోట్ల డబ్బు సంచులతో రాలేదని, అవసరమైతే నార్కో అనాలసిస్ టెస్ట్ కు సిద్ధమన్నారు. దొంగ నోట్లు పంచుతున్నామని, బీఆర్ఎస్ నాయకులు స్పిరిట్ తో మందు తయారు చేస్తున్నారని ఆరోపించిన సీతక్కపై ఎక్సైజ్ అధికారులు, ఎలక్షన్ కమిషన్ అధికారులు సుమోటోగా కేసు నమోదు చేయాలని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ములుగులో బీఆర్ఎస్ గెలుస్తుందనే ఆమె మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటక నుంచి కోట్ల రూపాయలు తెచ్చి ఎన్నికలలో పంచేందుకు నియోజకవర్గంలో దాచిపెట్టి మాపై ఆరోపణలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి దేశానికే ఆదర్శం

### ఎమ్మెల్యే చల్లా సతీమణి జ్యోతి



**వరంగల్ వాయిస్, పరకాల :** నిర్విరామంగా ప్రజా శ్రేయస్సుకై కృషి చేస్తున్న బీఆర్ఎస్ వైపే ప్రజలందరూ మొగ్గు చూపుతున్నారని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. గీసుగొండ మండలం ఎలుకుర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ మహిళలు చల్లా జ్యోతికి మగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా జ్యోతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ దేశంలో జరగని అభివృద్ధి తెలంగాణలో జరిగిందన్నారు. ఏ రాష్ట్రాల్లో అమలు కానీ సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని తెలిపారు. ఇతర రాష్ట్ర ప్రజలు సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. పరకాల నియోజకవర్గంలో రౌడీ రాజ్యం అంతం చేసి రామరాజ్యం తెచ్చిన మన నాయకుడు చల్లా ధర్మారెడ్డికి అత్యధిక మెజారిటీతో విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో బీఆర్ఎస్ నేతల ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, రేగొండ :** భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలవాలని మంగళవారం కాళేశ్వరంలో ముక్తీశ్వర స్వామి ఆలయంలో భూపాలపల్లి జిల్లా వ్యవసాయ కమిటీ డైరెక్టర్ కానుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి ఒక్క కుటుంబానికి చేరే విధంగా కృషి చేశారని అన్నారు. పేదలను ఆదుకున్న గొప్ప మనసున్న వ్యక్తి గండ్ర వెంకటరమణా రెడ్డి అని, అలాంటి వ్యక్తిని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి గండ్ర వెంకటరమణా రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్పూర్ సర్పంచ్ అంబాల చందు గౌడ్, గోరి కొత్తపల్లి మండల బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు బైకని సదన్ యాదవ్, జగ్గయ్యపేట గ్రామ శాఖ అధ్యక్షులు అమ్ముల రాజయ్య, సుల్తాన్పూర్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ మార్క కమలాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చల్లాను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని మమతా నగర్ కాలనీలో 10వ వార్డు కౌన్సిలర్ పసుల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కాలనీ వాసుల సమస్యలు తెలుసుకొని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పరకాల నియోజకవర్గంలో ఏ ఊరు ఎక్కడ ఉందో తెలియని రేవూరికి, పరకాల నియోజకవర్గంలో ప్రమాదానికి గురై ఆపదలో ఉన్న ప్రజల వద్ద పైసలు లాగి ఆస్తులు కూడబెట్టిన బీజేపీ అభ్యర్థిని నమ్మి ఓటేస్తారా లేదా మన కోసం వంద పడకల ఆసుపత్రిని పరకాలకు తీసుకు వచ్చిన చల్లాకు ఓటేస్తారా ఆలోచించాలన్నారు. పరకాల అభివృద్ధికి పాటుపడే ఎమ్మెల్యే చల్లాకు ఓటు వేసి మన పరకాలను మరింత అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రమేష్, పదో వార్డు సభ్యులు, మాజీ కౌన్సిలర్ ఆకుల కుమారస్వామి, శీను, రామారావు, రాజు, వెంకటేశ్వర్లు, సుధాకర్, సతీష్ పాల్గొన్నారు.

## కేసీఆర్ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తొర్రూర్ పట్టణంలో మంగళవారం నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలంలోని గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని ఆకాంక్షిస్తూ పాలకుర్తి నియోజకవర్గం నుంచి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమని పార్టీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళలు, యువజన నాయకులు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## గడపగడపకు బీఆర్ఎస్ మేనిఫెస్టో



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** మండల కేంద్రంలో బీఆర్ఎస్ మంథని నియోజక వర్గం సీనియర్ నాయకుడు అన్కరి ప్రకాష్ ఆధ్వర్యంలో 179వ బూత్ ఇంచార్జి, కోఆప్షన్ సభ్యుడు మసూద్ అలీ, 180వ బూత్ ఇంచార్జి ఐలయ్య, స్థానిక నాయకులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ కు మద్దతుగా దుబ్బగూడెంలో గడప గడపకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు.

## తూర్పు బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కారు జోరు కొనసాగుతూనే ఉంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ అధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ దామెర సర్వేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోవింద్ భాస్కర్ బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా నన్నపనేని నరేందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిప్ప వెంకటేశ్వర్లు, నీలం రాజ్ కిషోర్, డివిజన్ ఇంచార్జి బేతి అశోక్ బాబు, డివిజన్ అధ్యక్షులు బొల్లు సతీష్, వేల్పుల సునీల్ యాదవ్, ముఖ్య నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్ వస్తే కరెంటు తిప్పలు తప్పవు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మళ్లీ రైతులకు కరెంటు తిప్పలు తప్పవని పరకాల నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం గూడెంపాడు, కొత్తగట్టు, మల్కాపేట గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులకు ఎలాంటి న్యాయం జరగలేదని మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఐదు గంటల కరెంటు ఇస్తామని చెబుతున్న పార్టీని గెలిపిస్తారా లేదా 24 గంటల కరెంటు ఇస్తున్న రైతు ప్రభుత్వం కేసీఆర్ను గెలిపిస్తారో ప్రజలు ఆలోచించాలని అన్నారు. 60ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. రైతులకు 24 గంటల కరెంటు అందిస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, నాయకులు ఎనుక తల రవీందర్, కానుగంటి సంపత్ కుమార్, పాపని రవి, భాషబోయిన పైడి, ప్రవీణ్ రెడ్డి, కాంతాల కేశవరెడ్డి, రవి యాదవ్, సాగర్, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఫ్లెక్సీని చింపిన వ్యక్తి అరెస్ట్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ పార్టీ ప్రచారాలతో కూడిన ఫ్లెక్సీని చింపిన వ్యక్తిని మంగళవారం హనుమకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ నాయకులు బంక సంపత్ కుమార్ యాదవ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామని ఇన్ స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు. కేసు వివరాలు ప్రకారం సోమవారం సాయంత్రం సమయంలో అమృత జంక్షన్ ఆటో స్టాండ్ వద్ద పశ్చిమ నియోజకవర్గ 105, కాంగ్రెస్ నాయిని రాజేందర్ రెడ్డి తరపున కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారెంటీ పథకాలను కళాకారుల ద్వారా వివరిస్తూ ప్రచారం చేసుకుంటుండగా రాయపుర హనుమకొండకు చెందిన ఎండీ ఫిరోజ్ ఖాన్ అలియాస్ ఫయాజ్ (38), తండ్రి పేరు సలీం ఖాన్ ను పక్కా సమాచారం మేరకు తన ఇంటి వద్ద అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి విచారించారు. సదరు ఫిరోజ్ ఖాన్ అలియాస్ ఫయాజ్ మద్యం మైకంలో ఈ పని చేసినట్లు నేరం ఒప్పుకున్నారు. తనకు ఏ పార్టీతో సంబంధం లేదని విచారణలో తేలిందని, ప్రస్తుతం ఎన్నికల కోడ్ అములులో ఉందని, ఎవరైనా కావాలని ఉద్దేశంతో ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హనుమకొండ ఇన్ స్పెక్టర్ ఎన్.కరుణాకర్ సూచించారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి, వేలేరు మండలానికి చెందిన బీజేపీ నాయకులు, జేఎస్ఆర్ యువసేన సభ్యులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిదురాల సురేష్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం ఇంటింటికీ ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడుగుల గోపి, మీస మహేష్, ఆడెపు వెంకటయ్య, శ్రావణ్, కిషోర్, నవీన్, రమేష్, గోపాల్, ఫరీద్, రాజు, దిలీప్, శ్రీకాంత్, మహేష్, విజయ్, సందీప్, అజయ్, రాజ్ కుమార్, సతీష్ కుమార్, రాకేష్ పాల్గొన్నారు.

## రాజుకు తోడుగా నిలబడాలి




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పాలకుర్తి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా పనికర రాజు నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ ఎలక్షన్ కమిషన్ ఓకే చేసింది. కనుక నవ యువతను, నిరుద్యోగులను, మన లాంటి డబ్బు, అధికారం లేని వారిని రాజకీయాలకు పరిచయం చేయడానికి ఇది మంచి అవకాశంగా భావించి పనికర రాజుకు తోడుగా నిలబడి గెలిపించాలని కోరారు.

## బీఆర్ఎస్ మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చేకోడిల పరిశ్రమలో కార్మికులతో 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి మమేకమై వారి సమస్యలు తెలుసుకొని కేసీఆర్ గృహిణిలకు అందిస్తున్న సౌభాగ్య లక్ష్మి రూ.3000 పథకాన్ని వారికి వివరించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలోని పథకాలను వారికి వివరించి కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం లౌకిక వాద పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తీవ్రంగా కృషి చేయాలని హనుమకొండ సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి కార్యకర్తలను కోరారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం ఊట్కూరి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ కోసం, లౌకిక వాదం పెంపొందించుటకై ఇండియా కూటమి కృషి చేస్తున్నదన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ఆ పార్టీతో లోపాయికారిగా మద్దతు ఉన్న బీఆర్ఎస్ లను ఓడించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలలో నిలబడిన లౌకికవాద పార్టీ అయిన కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా పరిపాలిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తూ ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు తాకట్టు పెట్టిందని, లక్షలాది పరిశ్రమలు మూతపడడం వల్ల కోట్లాది ప్రజలు నిరుద్యోగులుగా మిగిలిపోయారని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని, ఉన్న ఉద్యోగులకు రక్షణ లేకుండా పోయిందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పగిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీయడంలో బీజేపీ ప్రభుత్వం విజయవంతం అయిందన్నారు. ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కి, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు, నిత్యావసర వస్తున్న ధరలు అదుపు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం పేదవానికి ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూమ్, పింఛన్లు, రేషన్ కార్డులు, నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. విద్యా వైద్యం అందించడంలో ఘోరంగా విఫలం చెందిందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, కర్రె లక్ష్మణ్, నకీర్త ఓదెలు, మునగాల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాస మహా అన్నదాన మహోత్సవం

### శ్రీ కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో సుప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో నవంబర్ 14 మంగళవారం నేటి నుంచి డిసెంబర్ 13 బుధవారం వరకు కార్తీక మాసోత్సవాలు జరగనున్నాయి. కార్తీక మాసోత్సవాలు పూర్వక వజ్రగ్రథిత పాశుపత మహారుద్రయాగ సహిత ఆకాశదీపోత్సవ, మహాఅన్నదాన మహోత్సవాలను ప్రముఖ శైవాగమ పండితుడు బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున అత్యంత వైభవంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఉదయం 4గంటలకు సుప్రభాత సేవ ఉత్సవ అనుగ్రహ విఘ్నేశ్వర పూజ మహోత్సవారంభం, సాయంత్రం 6గంటలకు ఆకాశ దీపోత్సవం, తీర్థ, ప్రసాద వితరణ కార్యక్రమాలను కన్నుల పండగ నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన దంపతులకు ప్రత్యేక మాసం వేల ఆలయానికి వచ్చిన భక్తులందరికీ కార్తీక మాస ఉత్సవ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి నుంచి కార్తీక మాసం పూర్తయ్యే వరకు ప్రతిరోజు ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. మంగళవారం అన్నదానం బండి రాణి-సదానందం దంపతులు నిర్వహించారు. . సాయంత్రం అల్పాహారం ఎర్రం లత రాజు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె వేంకటేశ్వర్లతో పాటు సోదా రామకృష్ణ, వైస్ ఛైర్మెన్ జయపాల్ రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, ధర్మకర్తల మండలి అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకటయ్య, భక్తులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో కాషాయ జెండా ఎగురవేస్తాం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి గెలుపు కోరుతూ తొర్రూరు పట్టణంలో 5, 6 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో కమలం జెండా ఎగురవేయడం ఖాయమని జోస్యం చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని తెలిపారు. ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి శూన్యమని, కేవలం ప్రచార ఆర్బాటం తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో రెండు సభలలో రెండు ప్రధాన హామీలను ఇచ్చారని, బీసీని ముఖ్యమంత్రి చేస్తామని , ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ రెండింటితోనే తెలంగాణలో దళిత, బహుజన, గిరిజనులు అంతా బీజేపీ వైపు చూస్తున్నారని, ఈసారి కచ్చితంగా తెలంగాణలో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. డబ్బు సంచులతో ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా అధికార ప్రతినిధి 15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, శేఖర్, జలగం రవి, విజయ్ కుమార్, సంతోష్, కాగు నవీన్, గంధం రాజు, చలపతి, నూకల నవీన్, శివ, జగదీష్, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## 20న కేసీఆర్ సభను జయప్రదం చేయండి



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో లింగాల ఘనపూర్ బీఆర్ఎస్ మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ఈ నెల 20న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ నెల 15, 16, 17న రెండవ విడత గడప గడపకు బీఆర్ఎస్ ప్రచారాన్ని చేపట్టాలనీ కడియం శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, ఎంపీపీ చీట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్ గౌడ్, డా”బొల్లపల్లి కృష్ణ, జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు దుసరి గణపతి, జిల్లా రైతు బంధు సమితి సభ్యుడు వంచ మనోహర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ బుషిగంపల ఉపేందర్, శ్రీ మాల్గం శ్రీశైలం, మార్పు శ్రీనివాస్ రెడ్డి, సమన్వయకమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, క్లస్టర్ సభ్యులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, గ్రామ రైతు కోఆర్డినేటర్స్, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ బూత్ కన్వీనర్స్, బూత్ కమిటీ సభ్యులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలలు ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నత లక్ష్యాలను సాధించగలరు

## జిల్లా కలెక్టర్ కె శశాంక




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** బాలలు ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నత లక్ష్యాలను సాధించగలరని జిల్లా కలెక్టర్ కె శశాంక అన్నారు. మంగళవారం బాలసదనంలో మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్తంగా బాలికల బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక ముఖ్యఅతిథిగా పాల్గొని బాలబాలికలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సభను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. బాల బాలికలందరూ సరైన పోషక ఆహారం తీసుకోవాలని సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని తెలియజేశారు. జిల్లాలో బాలుర కోసం చిల్డ్రన్ హోం అవసరం ఉందని, బాలికల బాలసదనంలో రక్షణ సంరక్షణతో పాటు వారికి డ్రాయింగ్, డాన్స్, ఆర్ట్ వంటి కార్యక్రమాలను నిర్వహించాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం బాలల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ఆటల పోటీలకు బహుమతులను అందజేశారు. కేక్ కట్ చేసి బాలికలకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి , జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు , జిల్లా వైద్యాధికారి అంబరీష , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ డా.నాగవాణి, సభ్యులు డా.అశోక్ , డా.డేవిడ్, బాల రక్షాభవన్ కోఆర్డినేటర్ లక్ష్మి, సీడీపీఓలు డెబోరా, శిరీష, బాలలపరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నన్నపునేని వాణి దేవి పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 20డివిజన్ కాశిబుగ్గకు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు చిమ్మని శివ సంతోష్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సతీమణి వాణీదేవి పుట్టినరోజు సందర్భంగా కాశిబుగ్గ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దూదం ప్రశాంత్, తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెట్టుగుట్టపై కార్తీకమాస పూజలు ప్రారంభం



**వరంగల్ వాయిస్, మడికొండ :** ఓరుగల్లు మహా నగరంలో అతి ప్రాచీనమైన, దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి, శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానాలలో మంగళవారం నుంచి కార్తీక మాసం ప్రారంభమైనందున ఉదయం స్వామి వారికి ప్రాతఃకాల మహాన్యాస రుద్రాభిషేకం నిర్వహించి అనంతరం భక్తులతో అభిషేకాలు జరిపించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో శ్రీ స్వామి వారిని దర్శించి, అభిషేకించారు. రామాలయంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. సాయంకాలం సూర్యాస్తమయం అనంతరం స్వామి వార్లకి ఆకాశ దీపోత్సవం నిర్వహించి, ప్రదోషకాల రుద్రాభిషేకం చేసి, విశేషంగా అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు, నక్షత్ర హారతి, చతుర్వేద స్వస్తి, రాజోపచార పూజలు, పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు కార్యనిర్వహణాధికారి కే. శేషు భారతి, అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణు వర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఏకశిలలో ఘనంగా బాలల దినోత్సవం



**వరంగల్ వాయిస్, దామెర :** దామెరలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ విద్యార్థినిలు, విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈఓగా సాయి దీక్షిత్, ప్రిన్సిపాల్ గా సాయి సిద్దార్థ, వైస్ ప్రిన్సిపాల్ గా శివరాం రెడ్డి, స్టాఫ్ ఇంచార్జిగా అభిషేక్ రెడ్డి విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి పాల్గొని నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, బాలల దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థిని విద్యార్థులు వివిధ ఉపన్యాసాలతో ప్రసంగించారు. ఆటపాటలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్, వస్కుల మణికుమార్, స్టాఫ్ ఇంచార్జి చొక్కం నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన ముత్యాల గాంధీ



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ సమక్షంలో మంగళవారం సైదాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పెర్కపల్లి గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకుడు ముత్యాల గాంధీ యాదవ్ 500మంది తన అనుచరులతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సతీష్ కుమార్ ఆహ్వానించారు. కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ లో సమున్నత స్థానం కల్పించబడుతుందని సతీష్ కుమార్ భరోసానిచ్చారు. ముత్యాల గాంధీ యాదవ్ మాట్లాడుతూ హుస్నాబాద్ గడ్డ మీద ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగురుతుందని, హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ గెలుపు ఖాయమైందని, ఆయన నాయకత్వాన్ని బలపరుస్తూ నేడు బీఆర్ఎస్ పార్టీలో చేరానని పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## రేపటి రేవంత్ సభను విజయవంతం చేయండి



**వరంగల్ వాయిస్, జనగామ :** పట్టణంలోని 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ ఆధ్వర్యంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కోడలు కొమ్మూరి దివ్యా రెడ్డి 17వ వార్డు ప్రజలకు బొట్టు పెట్టి రేపటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. వారితో పాటు జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా, జనగామ జిల్లా మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ వంగాల కళ్యాణి, జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుంకరి నిర్మల, 9వ వార్డు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మునిబేగం, జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకురాలు కుకట్ల సుజాత, తోడుసు విద్యావతి, కందుల చంద్రకళ, కూరపాటి మాధవి, బెజాడి పద్మ, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి ట్యాంక్ బండ్‌పై మెగా హెల్త్ క్యాంప్



**వరంగల్ వాయిస్, కాజీపేట :** వడ్డేపల్లి ట్యాంక్ బండ్ పై వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ డయాబెటిస్ దినం సందర్భంగా మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ హెల్త్ క్యాంపులో సుమారు 200 మంది టెస్టులను చేయించుకున్నారు. డాక్టర్ రఘుపతి ఓరుగంటి బృందంతో ఈ క్యాంపును ఏర్పాటు చేశారు. క్యాంపులో నాలుగు రకాల టెస్టులు చేశారు. వడ్డేపల్లి ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్యాంపు 200మందికి ఉచితంగా టెస్టులు చేయించి వారికి ఉన్న వ్యాధుల గురించి డాక్టర్ వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సార్ల రాజు, వడ్డేపల్లి ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి రాజేష్, ట్రెజరర్ కైలాష్ అగర్వాల్, కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు విలువైన ఆయుధం

## ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో అవగాహన



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకొనేలా విద్యార్థులు సమాజాన్ని జాగృతం చేయాలని ఓటరు అవగాహన కార్యక్రమంలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ తెలిపారు. ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కని, ఓటు విలువైన ఆయుధంతో సమానమని, విలువైన ఓటును ప్రలోభాలకు గురై అమ్ముకోవద్దని ఈ దిశగా చర్చ జరిపి కుటుంబీకులు, గ్రామస్థుల్లో అవగాహన కల్పించి, చైతన్యం తెచ్చే బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకునేలా విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్ గా మారి చైతన్యపరచాల్సిన అవసరం ఉందని, విద్యార్థులకు ఓటు హక్కుపై ఎన్నికల సంఘం పలు రకాల కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం, పదో తరగతిలో భారతదేశంలో ఎన్నికల వ్యవస్థపై పాఠ్యాంశాన్ని ప్రవేశపెట్టడం వల్ల ఎన్నికలపై సంపూర్ణమైన అవగాహన విద్యార్థులకు కలిగిందని నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గం మాస్టర్ ట్రైనర్ పిన్నింటి బాలాజీ రావు పేర్కొన్నారు. ఆర్థికంగా బలంగా ఉండి చదువుకున్నోళ్లే ఎక్కువ శాతం ఓటు వేయడానికి బద్ధకిస్తున్నారని, ఉన్నత విద్యావంతులు, మేధావులు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని, ఓటింగ్ శాతాన్ని పెంచి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆంగ్ల ఉపాధ్యాయులు కె.సంతోష్ కుమార్ తెలిపారు. ఉపాధ్యాయులు కె.మాధవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, డ్రాయింగ్, నృత్యాలు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయతో పాటు ఉపాధ్యాయులు శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీ రావు, వేముల మమత, సీహెచ్ మాధవి, కె.మాధవి, కె.మోహన్ రావు, ఓ.కృష్ణ, క్రాఫ్ట్ టీచర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.




## యశస్వినికి పెరుగుతున్న మద్దతు

### వీర తిలకం దిద్ది స్వాగతం పలుకుతున్న జనం

### టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్



# పాలకుర్తిలో కాంగ్రెస్ పై చేయి







(వరంగల్ వాయిస్, పాలకుర్తి)

**పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డికి ప్రజల మద్దతు లభిస్తుండడంతో వేగం పెంచింది. పాలకుర్తిలో విజయం సాధించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ అధిష్టానంసైతం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రాజకీయ ఉద్దండుడు, రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఎలాగైనా ఓడించాలన్న పట్టుదలతో కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి పావులు కదుపుతున్నారు. అందులో భాగంగానే సామాజిక, ఆర్థిక అంశాలతో పాటు ప్రజలతో ఉన్న సంబంధాలను దృష్టిలోపెట్టుకొని పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రముఖ ఎన్నారై హనుమాన్ల ఝాన్సీ రెడ్డి కోడలు యశస్విని రెడ్డికి టికెట్ కేటాయించారు. దీంతో ఆమెకు ప్రజల నుంచి ఆదరణ దినదినాభివృద్ధి చెందుతోంది. నియోజకవర్గంలోని ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పడుతున్నారు. గ్రామాల్లో మహిళలు మంగళ హారతులు ఇచ్చి, విజయ తిలకం దిద్ది కోలాటాలతో స్వాగతం పలుకుతున్నారు.**

### కాంగ్రెస్ జెండా.. ప్రజలకు అండ..

కాంగ్రెస్ జెండా పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. అక్రమంగా కోట్లకు పడగెత్తిన ఎర్రబెల్లి దయాకర్ రావును ఈసారి ఎన్నికల్లో ఓడిస్తానని శపథం చేశారు. తనకు ఒక్క అవకాశం కల్పిస్తే ప్రజాసేవకురాలిగా పనిచేస్తానంటున్నారు. నోట్ల కట్టలు, మద్యం సీసాలతో ఓట్లు అడగడానికి వస్తున్న వారికి ప్రజలు బుద్ధి చెప్పాలని సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని, ఈ నెలలో జరిగే ఎన్నికల్లో ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదని, గ్రామాల్లో ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ తోడుగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపిస్తామని యశస్విని రెడ్డి తెలిపారు.

### ఆడబిడ్డగా వచ్చాను..

మీ ఇంటి ఆడబిడ్డగా ఎన్నికల బరిలో అడుగు పెట్టాను.. తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కాంగ్రెస్ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి కోరుతున్నారు. జాతీయ పార్టీ అభ్యర్థిగా మీ ఇంటి ముందుకు వచ్చాను ఆశీర్వదించండి అంటూ అభ్యర్థిస్తున్నారు. నన్ను గెలిపిస్తే మీకు రుణపడి ఉంటానన్నారు. మాటంటే మాటే.. మాట తప్పను మడమ తిప్పను అంటూ హామీ ఇస్తున్నారు. అభివృద్ధిలో రాజీ పడేది లేదన్నారు. కల్వకుంట్ల కుటుంబానికి ఈ నెలలో జరిగే ఎన్నికలే చివరివని, ఎర్రబెల్లి దయాకర్ రావును ఇంటికి పంపడం ఖాయమని జోస్యం చెప్పారు. నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు బీఆర్ఎస్ తీరని అన్యాయం చేసిందన్నారు. ఆ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. రాజకీయ స్వలాభం కోసం పార్టీలు మారుస్తూ ప్రజలను మోసం చేస్తున్న నాయకులను ప్రజలు తరిమికొట్టాలని మామిడాల యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు.

### యశస్విని గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం..

పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి గెలుపుతోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రముఖ ఎన్నారై హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. 'వరంగల్ వాయిస్' ప్రతినిధితో ఆమె మాట్లాడుతూ.. ప్రజల ఓట్లతో అనేక పదవులు పొందిన రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అక్రమంగా కోట్లు దండుకున్నారని విమర్శించారు. అధికార పార్టీ మోసపూరిత మాటలను నమ్మొద్దని, అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారని, పదేళ్లలో చేయనిది ఇప్పుడు ఏం చేస్తారో ప్రజలు గమనించాలన్నారు. హామీలను పక్కనపెట్టి మాయమాటలతో మరోమారు ఎన్నికల్లో లబ్ధి పొందడానికి దయాకర్ రావు ముందుకు వస్తున్నారని, గ్రామాల్లో ప్రజలంతా ఆయనను నిలదీయాలని ఝాన్సీ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తక్షణమే ఆరు గ్యారెంటీ పథకాలైన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం, చేయూత స్కీములను తక్షణమే అమలు చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల్లో తన కోడలు మామిడాల యశస్వినికి అవకాశం కల్పిస్తే ఐదేళ్లపాటు సేవకురాలిగా పనిచేస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని ఆమె భరోసా ఇచ్చారు.







# కాంగ్రెస్ వస్తే రైతు'బంద్'

**మేమొస్తే మార్చి నుంచి రూ.16 వేలు**

**త్వరలో గిరిజన బంధు**

**తొర్రూరు ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్**





**వరంగల్ వాయిస్, తొర్రూరు :** బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే వచ్చే మార్చి నుంచి రైతు బంధును రూ.16వేలు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. అదే కాంగ్రెస్ పార్టీ వస్తే ఉన్న రైతు బంధును బంద్ చేస్తారని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరులో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ తీసుకొచ్చిన ప్రజాసంక్షేమ పథకాలన్నీ అక్కర్లేదని, తాము అధికారంలోకి రాగానే వాటిని ఎత్తివేస్తామని కాంగ్రెసోళ్లు చెబుతున్నారన్నారు. ఈ విషయంలో ప్రజలు బాగా ఆలోచించి ఓటు వేయాలని సీఎం కేసీఆర్ కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును పాలకుర్తి నియోజకవర్గంలో గెలిపించాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. 'మేం రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నం.. రైతుబంధు ఇస్తున్నం.. రైతుబీమా ఇస్తున్నం.. కాంగ్రెస్ నాయకులేమో నోటికొచ్చింది మాట్లాడుతున్నారని ఆరోపించారు. పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి కేసీఆర్‌కు ఏం పనిలేదు, ప్రజల సొమ్మును రైతుబంధు పేరుతో దుబారా చేస్తున్నాడని అంటున్నాడు. రైతుబంధు నిజంగా దుబారానేనా..? కాదు గదా..? రైతుబంధు ఉండాలంటే మనం ఏం జెయ్యాలె..? పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్‌రావును గెలిపించాలి. ఇక్కడ దయాకర్‌రావు గెలిస్తే రైతుబంధు రూ.16 వేలు అయితది. కాంగ్రెస్ గెలిస్తే ఉన్నది గూడా మాయమైతది' అని సీఎం అన్నారు.

## త్వరలో గిరిజన బంధు..

దళిత బంధు మాదిరిగానే గిరిజన బంధు తప్పకుండా అమలు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాక ముందు ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్లు పాలించింది. నాకన్న దొడ్డుగా, ఎత్తుగా ఉన్నవారు ముఖ్యమంత్రులు అయ్యారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడితే సరిపోదు. కనీసం మంచినీళ్లు ఎందుకు ఇవ్వలేదు. కృష్ణా, గోదావరి నదుల మధ్య ఉన్న ఈ భూభాగానికి మంచినీళ్లు ఇచ్చిన పాపాన పోలేదు. లంబాడీ బిడ్డలు మా తండాలో మా రాజ్యం కావాలంటే పట్టించుకోలేదు. ఈ నియోజకవర్గంలో 49 తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేశాం. అదే విధంగా గిరిజన రిజర్వేషన్లు 10 శాతం పెంచుకున్నాం. దళితబంధు మాదిరిగానే గిరిజన బిడ్డలు కూడా భూమి, ఉద్యోగం లేకుండా ఉంటే వారికి కూడా గిరిజన బంధు ఇస్తామని చెప్పాం. తప్పకుండా అమలు చేస్తాం. ఇవాళ దళిత సమాజం బిడ్డలు ఆలోచించాలి. ఎవ్వడన్న ఈ దేశంలో ఏ ప్రధాని అయినా, ముఖ్యమంత్రి అయినా, ఏ పార్టీ అయినా దళితుల గురించి ఆలోచించారా? దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. దళితబంధు పథకాన్ని పుట్టించిందే కేసీఆర్. విడతల వారీగా విరీ అందరికి దళితబంధు వస్తుందని కేసీఆర్ తెలిపారు. పాలకుర్తికి ఇంజినీరింగ్ కాలేజీ ఉరికి ఉరికి వస్తది. గ్రామానికి 100 నుంచి 150 ఇండ్లు మొదటి రెండేండ్లలో మంజూరు చేస్తాం. అన్ని వాగుల విరీద చెక్‌డ్యాంలు కట్టారు. భూగర్భజలాలు పెరిగాయి. కాంగ్రెస్ పాలనలో చివరకు పశువులకు గడ్డి లేకపోతే కబేళాలకు అమ్ముకున్న పరిస్థితి. మంచినీళ్లు, సాగునీళ్లకు ఇబ్బందులు. కరెంట్ కష్టాలు ఉండే. రాత్రిపూట బావుల వద్దకు రైతులు వెళ్తే పాములు కరిచి చచ్చిపోవుడు. ఆ బాధలన్నీ పోయాయి. ఇప్పుడిప్పుడే ముఖం తెలివి అయితా ఉన్నాం. ఈ ముఖం తెలివయ్యే తెలంగాణ మరింత తెలివికి రావాలి. మళ్లీ వెనక్కి పోవద్దు అని కేసీఆర్ పేర్కొన్నారు. పాలకుర్తిలో ఏం జరుగుతుందో తెలుసు నాకు.. అమెరికా నుంచి విమానంలో వచ్చి ఐదు రోజు మురిపించేటోడు మనకు కిరీటం పెడుతారా..? టోపీ పెట్టి మళ్లీ విమానాం ఎక్కుతారు. పొద్దున్నుంచి రాత్రి వరకు విరీ మధ్యలో ఉండే వ్యక్తి ఎర్రబెల్లి దయాకర్ రావు. బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తుంది. 30న యువకులు దయచేసి ప్రతి ఒక్క ఓటు పోల్ చేయించాలి. ఇది పోరాటాల పురిటి గడ్డ.. ద్వైవభక్తి ఉన్న గడ్డ, పోతన పుట్టిన గడ్డ, బందగీ, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పుట్టిన గడ్డ పాలకుర్తి గడ్డ.. విరీరంతా పోరాటానికి వారసులు. ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలి అని కేసీఆర్ కోరారు.

## బంగాళాఖాతంలో కలుపుదాం..

ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని తీసి బంగాళాఖాతంల వేస్తరట. వారినే బంగాళాఖాతంలో కలుపుదామన్నారు. ఏకంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధే ఈ మాట అంటున్నడు. ఇక్కడి కాంగ్రెస్ నేతలు అదే పాట పాడుతున్నరు. అసలు ధరణి పోర్టల్ ఎందుకు తెచ్చినం..? భూముల క్రయవిక్రయాల్లో అక్రమాలను అరికట్టడానికేగా..? ధరణి రాకముందు రైతుల మీద చాలా మొగోళ్లు ఉండెటోళ్లు. వీఆర్‌వో ఒక భర్త, గిర్దవార్ ఒక భర్త, ఎమ్మార్వో ఒక భర్త, ఆపైన ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, కలెక్టర్ ఇలా చానమంది ఉండేది. రైతుల బతుకులు వాళ్ల చేతుల ఉండె. సంతకాల కోసం వాళ్ల చుట్టూ తిరగాల్సి వచ్చేంది. బిల్లు రావాల్నంటే వాళ్లకు లంచాలు ఇయ్యాల్సి వచ్చేది. ఇయ్యన్నీ పోవాల్ననే బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తెచ్చింది. ఇప్పుడు మీ బొటన వేలు పెట్టనిదే మీ భూమి ఎవరి పేరు మీదకు మారదు. ముఖ్యమంత్రి తల్చుకున్నా మీ భూమిని ఇంకొకరి పేరు మీదకు మార్చలేడు' అని సీఎం తెలిపారు.









# ఇందిరమ్మ రాజ్యం తెద్దాం..

**కేసీఆర్ ఉన్నంత వరకు ఉద్యోగాలు రావు**

**తాగుబోతుల రాష్ట్రంగా మార్చిన మహానేత**

**టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి**

**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట/స్టేషన్ ఘన్ పూర్ :** అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే మనం కోరుకున్న తెలంగాణ ఆవిష్కృతమవుతుందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం స్టేషన్ ఘన్ పూర్, వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన నాటినుంచి తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చారని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రజలకు చేసింది ఏం లేదన్నారు. నమ్మించి మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ అని విమర్శించారు. "ఆంధ్రలో అధికారం కోల్పోతామని తెలిసినా.. సోనియా గాంధీ తెలంగాణను ఇచ్చిందన్నారు. యువకులకు ఉద్యోగాలు రావాలని సోనియా తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ వస్తే.. రైతుబంధు ఆపుతారని కేసీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నాడని విమర్శించారు. ఉపాధి హామీ కూలీకి వెళ్లే ప్రతి ఒక్కరికీ ఏడాదికి రూ.12వేలు ఇస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తామని, ఇల్లు కట్టుకునేందుకు పేదలకు రూ.5 లక్షలు ఇస్తామని, విద్యార్థుల చదువుల కోసం రూ.5లక్షల గ్యారంటీ కార్డు ఇస్తామన్నారు. అవినీతి, కుటుంబ పాలనను తరిమికొట్టాలంటే.. అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ ను గెలిపించి.. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని రేవంత్ రెడ్డి కోరారు.

తెలంగాణలో నిరుద్యోగులు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే రాష్ట్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. బావి దగ్గర ఉచిత కరెంటు అని చెప్పి ఇంటి దగ్గర కరెంటు బిల్లు వసూల్ చేస్తున్నాడని దుయ్య బట్టారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత ఆశపడిందని.. కానీ, యువత ఆశలపై కేసీఆర్ నీళ్లు చల్లారని ఆరోపించారు. ఉద్యోగాలు రాక యువకులు ఆత్మహత్య చేసుకుంటే.. ఏ బాధిత కుటుంబాన్నైనా కేసీఆర్ పరామర్శించారా అని ప్రశ్నించారు. కేసీఆర్ మళ్లీ వస్తే ఉద్యోగికి చేటు అని హెచ్చరించారు. కేసీఆర్ ఉన్నంతవరకు యువతకు ఉద్యోగాలు రావన్నారు. కేసీఆర్ ఉద్యోగం ఊడగొడితేనే యువత ఆనందంగా జీవిస్తారన్నారు. కాంగ్రెస్ ను గెలిపిస్తే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసే బాధ్యత మేము తీసుకుంటామంటూ హామీ ఇచ్చారు. పేద రైతుల భూములను గుంజుకుంటున్నారని మండిపడ్డారు. దోచుకోవడానికి కేసీఆర్ వస్తున్నాడని%ా% మీకు అండగా ఉండేందుకే కాంగ్రెస్ వస్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆసరా పింఛన్ రూ.4వేలకు పెంచుతామని, రైతు భరోసా కింద రైతులను ఆదుకుంటామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com